# మధ్యయుగ ఆంధ్రదేశంలో వాణిజ్య జీవనం

డా. రామాయణం నరసింహారావు
ఎం.ఏ., పిహెచ్.డి.

అనువాదం

డా. జనప వెంకటరాజం
డా. దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి
డా. గోవిందరాజు చక్రధర్

ఎమెస్కో

# విషయసూచిక


1. ఉపోద్ఘాతం 13

2. పెక్కంద్రు 21

3. నకరము 40

4. ప్రభుత్వ సమయాలు, సమయసేనలు 55

5. పంచాహణం వారు 60

6. తెలికి వేపురు 67

7. కాంపులు 77

8. సాలెవారు 82

9. మహాజనులు 86

10. కరణాలు 101

11. రెడ్లు 102

12. నాయకులు 105

13. అష్టాదశ ప్రజలు 108

# ఉపోద్ఘాతం

పరస్పర సహకారం కోసం మానవుడి ప్రాథమిక సహజాతం నుండి ఉద్బుద్ధమైన వాణిజ్య కార్యకలాపం అన్ని సంస్కృతులలోనూ ఒక ఆవశ్యకమైన అంశం. వాణిజ్య కార్యకలాపపు గాఢత, విస్తృతి సాంస్కృతిక వికాసానికి, సామాజిక ప్రగతికి నిస్సందేహమైన ఒక చిహ్నం. అత్యంత ఆదిమ సమాజాలలో కూడా ఆ సమాజ సభ్యుల మధ్య ఎంతో కొంత స్థాయిలో సహకారం ఉండి తీరుతుంది. కానీ ఈ సహకార ప్రయత్నానికి వ్యవస్థీకృతమైన అభివృద్ధి మాత్రం చాలా తరువాతి కాలానికి, సామాజిక వికాసంలో మరింత ఉన్నత దశకు సంబంధించినది.

భారతదేశంలో చక్కగా అభివృద్ధి చెందిన వాణిజ్య కార్యకలాపం ప్రారంభాన్ని వేదకాలంలోనే మనం చూడవచ్చు. ఈ కార్యకలాపం ఆర్థిక రంగంలో ప్రారంభం కావడం ఆసక్తిదాయకం. బహుశ ఇది సహజమే. ఎందుకంటే భౌతిక సంపదకోసం అన్వేషణలో ఈ సహకారానికి ఎంతో ఆవశ్యకత ఉంది. కాలానుగుణంగా పెరుగుతున్న అభద్రతనుండి బయట పడటానికి ఇది అవసరమైంది. వర్తకులు దేశవ్యాప్తంగా ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లవలసిన అవసరం ఏర్పడింది. ఈ ప్రయాణాలు అననుకూలమైన భద్రతలేని మార్గాలలో జరగవలసి వచ్చింది. ఈ మార్గాలలో[1] నిండుగా వున్న దోపిడి దొంగల వ్యవస్థీకృతమైన గుంపులను ఎదుర్కోవడానికి వర్తకులు కూడా వ్యవస్థీకృతంగా ప్రయత్నాలు చేయవలసి వచ్చింది. ఇందుమూలంగా వర్తక సమాజాల వాణిజ్య కార్యకలాపాలకు ఇది ఒక సైనిక కోణాన్ని కూడా ఇచ్చింది.

వర్తకశ్రేణులతో మొదలైన ఈ వాణిజ్య కార్యకలాపం కాలక్రమంలో మరిన్ని ఇతర రంగాలలోకి చొచ్చుకొని పోయింది. క్రీ.పూ 5, 6 శతాబ్దాల నాటికి ఇది నిపుణ, అనిపుణ వృత్తులెన్నిటికో ఒక విశిష్ట లక్షణమైంది. తరచుగా జాతకకథలు